క్లుప్తంగా

పెళ్లికుమారుడైన వేంకటాచలుడు



తిరువూరు: తిరువూరులోని వేంకటాచలస్వామి తిరు కల్యాణ మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామి వారిని పెళ్లి కుమారుడిగా అలంకరించారు. ఆలయంలో నిత్యహోమం, బలిహరణ, విశేష పూజల అనంతరం స్వామివారికి పెళ్లి కుమారుడి అలంకరణ చేశారు. ఆలయ అర్చకులు దేవయాజనం వేణుగోపాలాచార్యులు, దీవి ఉదయ కుమారాచార్యులు కార్యక్రమాలను నిర్వహించారు.

రైతులకు విద్యుత్ మోటార్ల పంపిణీ



ఎ.కొండూరు: వైఎస్సార్ జలకళ విద్యుత్ మోటార్లను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఉపాధి హామీ పథకం అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ కె. పార్థసారథి అన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం వైఎస్సార్ జలకళ విద్యుత్ మోటార్లను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ చీమలపాడు, రామచంద్రాపురం, రేపూడి, గొల్లమండల గ్రామాలకు చెందిన ఏడుగురు రైతులకు విద్యుత్ మోటార్లు పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ భూక్య గనియా, వైస్ ఎంపీపీ గుంటక శివారెడ్డి, ఏపీఓ జె. రామారావు, రైతులు పాల్గొన్నారు.

ఏకగ్రీవంగా మత్స్య సహకార సంఘం ఎన్నిక

ఈలప్రోలు(ఇబ్రహీంపట్నం): ఈలప్రోలు గ్రామంలో హరిజన మత్స్య సహకార సంఘం పాలకవర్గం ఎన్నిక శుక్రవారం జరిగింది. హైకోర్టు ఉత్తర్వుల మేరకు జిల్లా మత్స్య శాఖాధికారి బి.శ్యామ్ లెనిన్‌బాబు ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. సంఘం సభ్యులు 9 మంది పాలకవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన సభ్యులకు ఎన్నికల అధికారి నియామక పత్రాలు అందజేశారు. మత్స్యశాఖ అధికారులు రామకృష్ణ, గోపీనాథ్, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యతోనే అభివృద్ధి

ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

ఇబ్రహీంపట్నం: ఎస్సీ ఎస్టీల అభివృద్ధి విద్యతోనే సాధ్యమవుతుందని, ఆ దిశగా ఎస్సీలు, ఎస్టీలు అడుగులు వేయాలని తెలంగాణ బీఎస్పీ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. విజయవాడ వెళుతున్న క్రమంలో స్థానిక బహుజన సంఘాల నాయకులు ఇబ్రహీంపట్నంలో ఆయనకు ఘనస్వాగతం పలికారు. సౌత్ సెంట్రల్ రైల్వే ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు బండారు విజయరాజు గృహంలో ఆయనతో సమావేశమయ్యారు. ముందుగా అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

నిమ్రా ఇంజినీరింగ్ కళాశాలకు యూజీసీ గుర్తింపు

జూపూడి(ఇబ్రహీంపట్నం): నిమ్రా ఇంజినీరింగ్ కళాశాలకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ గుర్తింపు లభించిందని కళాశాల అకడమిక్ డైరెక్టర్ తమ్మినేని నారాయణమూర్తి తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 1997లో ప్రారంభించిన కళాశాల దినదినాభివృద్ధి చెంది నేడు ఇంజినీరింగ్, ఎంటెక్, ఎంబీఏ, ఎంసీఏ తదితర కోర్సులు విద్యార్థులకు అందిస్తోందన్నారు. ఈ కోర్సులకు యూజీసీ 2 ఎఫ్ గుర్తింపు లభించిందని తెలిపారు. ప్రిన్సిపాల్ అక్బర్‌ఖాన్, డీన్ పారూఖీ, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమానికి ఇనుప మంచాలు అందజేత

మైలవరం: మైలవరంలో రత్నం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృద్ధాశ్రమానికి దాత ఐదు ఇనుప మంచాలను శుక్రవారం అందజేశారని ఆశ్రమ నిర్వాహకురాలు బి. సుభద్ర తెలిపారు. జి. కొండూరు మండలం గంగినేనిపాలెం సర్పంచ్ డాక్టర్ పిల్లి రామారావు ఆర్థిక సహాయంతో ఐదు ఐరన్ ఫోల్డింగ్ మంచాలు అందజేశారన్నారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకురాలు సుభద్ర, కో–ఆర్డినేటర్ సీహెచ్ ప్రశాంతి దాత డాక్టర్ రామారావుకు కృతజ్ఞతలు తెలిపారు.

దివ్యాంగులు ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలి

ఆగిరిపల్లి: దివ్యాంగులు ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలని శాంత బయోటెక్ వ్యవస్థాపకుడు, పద్మభూషణ్ డాక్టర్ వరప్రసాద్ రెడ్డి అన్నారు. తోటపల్లిలోని హీల్ సంస్థ అవయవ కేంద్రంలో 20 మంది దివ్యాంగులకు కృత్రిమ కాళ్లను అందజేశారు. విశ్రాంత ఉపాధ్యాయిని లాగిశెట్టి దాక్షాయని, జీ అండ్ జే లక్ష్మి హోమ్స్ అధినేత కాకర్ల శంకరరావు, అనంతపురం 1973 సంవత్సరానికి చెందిన ఇంజినీరింగ్ పూర్వ విద్యార్థులు, దాతల సహకారంతో కృత్రిమ కాళ్లను అందజేశారు. కార్యక్రమంలో హీల్ వ్యవస్థాపక అధ్యక్షుడు కోనేరు సత్యప్రసాద్, కోవెలమూడి దుర్గాదేవి, హీల్ ఇండియా అధ్యక్షులు రామవతార్ యాదవ్, హీల్ ఉపాధ్యక్షుడు ప్రసాద్‌రావు, క్యాంపస్ చైర్మన్ ధనప్రకాష్ పాల్గొన్నారు.

నేడు నాగేంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ఠ

గోపవరం(ముసునూరు): గోపవరం శివారు నాగేంద్రపురంలోని సుప్రసిద్ధ నాగేంద్ర స్వామివారికి శుక్రవారం ఉదయం అర్చకుడు బ్రహ్మశ్రీ పల్లం చిట్టిబాబు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం హోమాలు చేశారు. శనివారం ఉదయం 11.46 గంటలకు స్వామివారి ఆలయ, విగ్రహ, శిఖర ప్రతిష్ఠలను నిర్వహించి, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో 15 వేల మంది భక్తులకు అన్నదానం చేస్తామని నిర్వాహకులు తెలిపారు.

వైభవంగా బ్రహ్మోత్సవాలు ప్రారంభం

నేడు కల్యాణం



పెళ్లి కుమారుడైన శేషాచల శ్రీనివాస స్వామి. పక్కన శ్రీదేవి భూదేవి అమ్మవార్లు

మెట్టగుట్ట(గంపలగూడెం): గంపలగూడెం మండలం పెనుగొలను శివారు మెట్టగుట్టపై విరాజిల్లుతున్న శేషాచల శ్రీనివాస స్వామి ఆలయంలో మూడు రోజులు జరుగనున్న వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. సుప్రభాత సేవతో ప్రత్యేక కార్యక్రమాలను ఆలయ అర్చకులు తూమాటి యోగానందాచార్యులు, తూమా టి శ్యామసుందరాచార్యులు ప్రారంభించారు. శేషాచల శ్రీనివాసస్వామి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లకు పంచామృతాలతో అభిషేకం జరిపారు. అనంతరం దేవతామూర్తులను ప్రత్యేకంగా అలంకరించారు. విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనం, అగ్ని ప్రతిష్ఠాపన, అంకురారోహణ, ధ్వజారోహణ, భేరిపూజ తదితర కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ జొన్నల ప్రతాపరెడ్డి, కమిటీ సభ్యులు పర్యవేక్షించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం 10 గంటలకు శ్రీదేవి భూదేవి సమేత శేషాచల శ్రీనివాసస్వామి కల్యాణం నిర్వహిస్తారు.

కోకిలంపాడు అభివృద్ధికి నిధులు కేటాయించండి



ఎంపీ కేశినేని నానిని కలిసిన కోకిలంపాడు గ్రామస్తులు

విజయవాడస్పోర్ట్స్: తిరువూరు మండలంలోని కోకిలంపాడు గ్రామ పంచాయతీలోని గ్రామాల అభివృద్ధికి ఎంపీ ల్యాడ్స్ కేటాయించాలని ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని)ని గ్రామస్తులు కోరారు. తిరువూరు ఎంపీపీ గద్దల ఏసురత్నం, కోకిలంపాడు సర్పంచ్ గంగాధరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో విజయవాడలోని ఎంపీ కార్యాలయంలో ఎంపీ నానిని గ్రామస్తులు శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రామ పంచాయతీ శివారు సంజీవపురం గ్రామంలోని రామాలయాన్ని దళిత బంధు పథకంలో అభివృద్ధి చేయాలని, తాగునీటి పైప్‌లైన్ ఏర్పాటు చేయాలని, కోకిలంపాడు గ్రామంలో కమ్యూనిటీ భవనాన్ని నిర్మించాలని, దీనికి సంబంధించిన నిధులను ఎంపీ ల్యాడ్స్ నుంచి కేటాయించాలని కోరారు. ఎంపీ సానుకూలంగా స్పందించారు. గ్రామంలోని సమస్యల పరిష్కారానికి నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు.

ఎయిడ్స్ నియంత్రణపై ప్రచారం

తిరువూరు: ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కల్పిస్తూ జాతీయ ఎయిడ్స్ నియంత్రణ మండలి ఆధ్వర్యంలో తిరువూరు పట్టణంలో శుక్రవారం బుర్రకథ దళం ప్రచారం నిర్వహించింది. ఎయిడ్స్ వ్యాధి వ్యాప్తికి కారణాలు, నియంత్రణ మార్గాలను కళారూపంలో వివరించారు. క్షయ వ్యాధిపై కూడా అవగాహన కల్పించారు. కళాకారులు ప్రసాద్, తిరుపతి, నాగేంద్ర ప్రదర్శన ఇచ్చారు. ఇన్‌చార్జి ఎంపీడీఓ నాగేశ్వరరావు, వైద్యాధికారులు పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

చాట్రాయి: సూరంపాలెం గ్రామంలోని అభయాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళలు హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. అనంతరం అన్నదానం చేశారు. నూజివీడు మాజీ ఎమ్మెల్యే చిన్నం రామకోటయ్య స్వామి వారికి పూజలు చేశారు.

ఏఐటీయూసీ, రైతుసంఘం నిరసన ప్రదర్శన

నూజివీడు: రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో గద్దె దింపాలని ఏఐటీయూసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చలసాని వెంకట రామారావు పిలుపునిచ్చారు. దేశ రాజధాని ప్రాంతంలో ఆందోళన చేస్తున్న రైతులపై కాల్పులు జరిపి యువ రైతును బలి తీసుకున్న కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా వామపక్షాల పిలుపు మేరకు పట్టణంలోని చిన్న గాంధీ బొమ్మ సెంటర్‌లో ఏఐటీయూసీ, ఏపీ రైతుసంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. రామారావు మాట్లాడుతూ రైతులు గిట్టుబాటు ధర అడిగితే కాల్చి చంపుతారా అని ప్రశ్నించారు. ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ శాంతియుతంగా ఆందోళన చేస్తున్న రైతులపై లాఠీఛార్జీ చేయడం, టియర్‌గ్యాస్, ప్లాస్టిక్ బుల్లెట్‌లతో మితిమీరిన బలప్రయోగం చేయడం దారుణమన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం సీనియర్ నాయకులు కొమ్మన నాగేశ్వరరావు, నాయకులు బత్తుల వెంకటేశ్వరరావు, చాట్ల పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

మామిడిలో తెగుళ్ల నివారణకు చర్యలు చేపట్టాలి



మామిడితోటలకు సోకిన తెగులును పరిశీలిస్తున్న ఉద్యాన శాఖాధికారి

తిరువూరు: తిరువూరు మండలంలోని మామిడితోటల్లో పలు తెగుళ్లు సోకడంతో ఉద్యాన వన అధికారులు శుక్రవారం పరిశీలించారు. తేనె మంచు, తామర పురుగు, పిందె రాలే సమస్యలతో మామిడి పంటకు ఏర్పడే నష్టాన్ని ఉద్యానవన అధికారి సోహెల్ అహ్మద్ రైతులకు వివరించారు. తెగుళ్ల నివారణకు మామిడి తోటల్లో జిగురు అట్టలు ఏర్పాటు చేయాలని సూచించారు. పిప్రొనిల్ 80 శాతం 0.4 గ్రాములు లేదా థాయోమిథాగ్జామ్ 0.5 గ్రాములను లీటరు నీటికి వేపనూనెతో కలిపి పిచికారీ చేయాలని, కాయ మచ్చ తెగులు నివారణకు హెక్జాకోనజోల్ 2 మిల్లీ లీటర్లను లీటరు నీటిలో కలిపి లేదా ఆజాక్స్ ట్రోపిన్ ఒక మిల్లీ లీటరును కలిపి పిచికారీ చేయాలన్నారు. మామిడిలో చీడపీడలు, నీటిఎద్దడి పోషక లోపాల కారణంగా హార్మోన్ల సమతుల్యత లోపించి పిందె రాలే సమస్య వస్తుందని, దీని నివారణకు పిందె కట్టు దశ నుంచి కాయ పెరిగే దశ వరకు కనీసం రెండు నీటి తడులను ఇవ్వాలని సూచించారు. ప్రతి చెట్టుకు కిలో యూరియా అర కిలో పొటాష్ వేయాలని, సస్యరక్షణ చర్యలకు తమ కార్యాలయంలో పూర్తి సమాచారం పొందవచ్చని చెప్పారు.

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

సర్పంచ్ రమేష్‌బాబు



విద్యార్థిని ఐశ్వర్యకు బహుమతులు అందిస్తున్న సర్పంచ్ రమేష్‌బాబు, గణపతిరెడ్డి

కొండపర్వ (విస్సన్నపేట): త్వరలో జరుగనున్న పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని సర్పంచ్ జి. రమేష్‌బాబు అన్నారు. కొండపర్వ గ్రామంలోని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో గత ఏడాది పదో తరగతి, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినులకు ప్రోత్సాహక బహుమతులను నరసాపురం గ్రామానికి చెందిన మాజీ సొసైటీ అధ్యక్షుడు అల్లు గణపతిరెడ్డి అత్తమామలు రేగళ్ల నాగేశ్వరరెడ్డి, అనసూయమ్మ జ్ఞాపకార్థం శుక్రవారం అందజేశారు. అనంతరం గురుకుల పాఠశాలలో పదో తరగతి, ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థినులకు పరీక్షా ప్యాడ్‌లు, పెన్నులు అందజేశారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు జి. చంద్రశేఖరరావు, మాజీ సొసైటీ అధ్యక్షుడు అల్లు గణపతిరెడ్డి, జి. భాస్కరరెడ్డి, కాసర చెన్నారెడ్డి, రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగి రాజు, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ స్వర్ణలత, కళాశాల ప్రిన్సిపాల్ రాము, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సంఘ సంస్కర్త గాడ్గేబాబాకు నివాళి

విస్సన్నపేట: గొప్ప సంఘ సంస్కర్త సంత్ గాడ్గేబాబా అని బహుజన దళిత ఐక్య వేదిక ఉపాధ్యక్షుడు జేటీ రాజేంద్రప్రసాద్ అన్నారు. స్థానిక అంబేడ్కర్ సెంటర్‌లో గాడ్గే బాబా జయంతి కార్యక్రమం నిర్వహించారు. బాబా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మాజీ సర్పంచ్ పల్లెపాం లక్ష్మయ్య, బహుజన దళిత ఐక్య వేదిక నాయకులు గొర్రె లాజరస్, పిల్లి రాజేష్, జయరాజు పాల్గొన్నారు.

క్లుప్తంగా

వైఎస్సార్ సీపీ నాయకుల ఆర్థిక సాయం

చింతలవల్లి(ముసునూరు): ప్రమాదంలో తీవ్ర గాయాల పాలై సర్జరీ అనంతరం ఇంటికి తిరిగి వచ్చిన బాధితునికి వైఎస్సార్ సీపీ నాయకులు ఆపన్న హస్తం అందించారు. చింతలవల్లి గ్రామానికి చెందిన తొమ్మండ్రు బాబూరావు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, చికిత్స పొంది ఇంటికి చేరుకున్నాడు. సర్పంచ్ పిల్లి సత్యనారాయణ, వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షుడు సుగసాని శ్రీనివాసరావు శుక్రవారం రాత్రి బాధితుడిని పరామర్శించి, రూ.4 వేలు ఆర్థిక సాయం అందించారు. సచివాలయ కన్వీనర్లు దువ్వూరి లక్ష్మణరావు, తొర్లపాటి శ్రీనివాసరావు, గృహసారథి దువ్వూరి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

నిమ్రా ఇంజినీరింగ్ కళాశాలకు యూజీసీ గుర్తింపు

జూపూడి(ఇబ్రహీంపట్నం): నిమ్రా ఇంజినీరింగ్ కళాశాలకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ గుర్తింపు లభించిందని కళాశాల అకడమిక్ డైరెక్టర్ తమ్మినేని నారాయణమూర్తి తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 1997లో ప్రారంభించిన కళాశాల దినదినాభివృద్ధి చెంది నేడు ఇంజినీరింగ్, ఎంటెక్, ఎంబీఏ, ఎంసీఏ తదితర కోర్సులు విద్యార్థులకు అందిస్తోందన్నారు. ఈ కోర్సులకు యూజీసీ 2 ఎఫ్ గుర్తింపు లభించిందని తెలిపారు. ప్రిన్సిపాల్ అక్బర్‌ఖాన్, డీన్ పారూఖీ, తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులు ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలి

ఆగిరిపల్లి: దివ్యాంగులు ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలని శాంత బయోటెక్ వ్యవస్థాపకుడు, పద్మభూషణ్ డాక్టర్ వరప్రసాద్ రెడ్డి అన్నారు. తోటపల్లిలోని హీల్ సంస్థ అవయవ కేంద్రంలో 20 మంది దివ్యాంగులకు కృత్రిమ కాళ్లను అందజేశారు. విశ్రాంత ఉపాధ్యాయిని లాగిశెట్టి దాక్షాయని, జీ అండ్ జే లక్ష్మి హోమ్స్ అధినేత కాకర్ల శంకర రావు, అనంతపురం 1973 సంవత్సరానికి చెందిన ఇంజినీరింగ్ పూర్వ విద్యార్థులు, దాతల సహకారంతో కృత్రిమ కాళ్లను అందజేశారు. కార్యక్రమంలో హీల్ వ్యవస్థాపక అధ్యక్షుడు కోనేరు సత్యప్రసాద్, కోవెలమూడి దుర్గాదేవి, హీల్ ఇండియా అధ్యక్షులు రామవతార్ యాదవ్, హీల్ ఉపాధ్యక్షుడు ప్రసాద్‌రావు, క్యాంపస్ చైర్మన్ ధనప్రకాష్ పాల్గొన్నారు.

నేడు నాగేంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ఠ

గోపవరం(ముసునూరు): గోపవరం శివారు నాగేంద్రపురంలోని సుప్రసిద్ధ నాగేంద్ర స్వామివారికి శుక్రవారం ఉదయం అర్చకుడు బ్రహ్మశ్రీ పల్లం చిట్టిబాబు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం హోమాలు చేశారు. శనివారం ఉదయం 11.46 గంటలకు స్వామివారి ఆలయ, విగ్రహ, శిఖర ప్రతిష్ఠలను నిర్వహించి, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో 15 వేల మంది భక్తులకు అన్నదానం చేస్తామని నిర్వాహకులు తెలిపారు.

బాల రావమ్మకు ప్రత్యేక పూజలు



ఆగిరిపల్లి: తోటపల్లిలోని దుగ్గిరాల బాల రావమ్మ తిరునాళ్లను పురస్కరించుకుని రెండో రోజు శుక్రవారం తోటపల్లి, ఆగిరిపల్లి, కనసానపల్లి గ్రామాల్లోని అమ్మవారికి భక్తులు పాల పొంగళ్లు సమర్పించి, ప్రభలపై మొక్కులను చెల్లించుకున్నారు. అమ్మవారిని పూలమాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అర్చకులు సహస్ర కుంకుమార్చనలు నిర్వహించారు. అమ్మవారి ఉత్సవమూర్తిని గ్రామంలో ఊరేగించారు. ఆగిరిపల్లిలోని రావమ్మ తల్లిని ప్రత్యేకంగా అలంకరించారు. మూడో రోజు శనివారం ఆగిరిపల్లి, తోటపల్లి, కనసానపల్లిలో రావమ్మ తల్లి ఆలయాల వద్ద భారీ ఎత్తున పాలపొంగళ్లు నిర్వహించనున్నారు.

ఎన్ఎస్ఎస్ వలంటీర్ల సేవలు అభినందనీయం



నూజివీడు: ఉద్యాన పాలిటెక్నిక్ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్ల సేవలు అభినందనీయమని మిట్టగూడెం సర్పంచ్ నరసింహారావు అన్నారు. శుక్రవారం గ్రామంలో ఏర్పాటు చేసిన సేవా శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. తరగతి గదుల్లో పుస్తకాల్లోని విజ్ఞానాన్ని నేర్చుకోవడంతో పాటు ప్రజల సమస్యలను, సమాజంలోని పరిస్థితులపై అవగాహన పెంచుకునేందుకు ఇలాంటి శిబిరాలు దోహదపడతాయన్నారు. అనంతరం వలంటీర్లు పరిసరాల పరిశుభ్రతపై గ్రామంలోని ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఇంటిని సందర్శించి వారి సమస్యలపై సర్వే చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రత్తిపాటి విజయలక్ష్మి, వైఎస్సార్ సీపీ నాయకుడు సీతారామయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి



నూజివీడు: మానవ జీవనం ఆరోగ్యకరంగా ఉండాలంటే తాగునీరు, పరిసరాల పరిశుభ్రత ఎంతో కీలకమని ఏపీ మహిళా అభివృద్ధి సొసైటీ ఏలూరు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కె.శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని మెప్మా కార్యాలయంలో శుక్రవారం స్వయం సహాయక సంఘాల మహిళలకు నీరు, పరిశుభ్రత అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తాగునీరు పరిశుభ్రంగా ఉండాలని, కాచి చల్లార్చిన నీటిని తాగడం వల్ల చాలా రకాల వ్యాధులు దరిచేరవని చెప్పారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. చెత్తను వీధుల్లో, ఇళ్ల పక్కన ఖాళీ స్థలాల్లో పడేయకుండా డస్ట్‌బిన్‌లో వేసి మున్సిపాలిటీ చెత్త ట్రాక్టర్ వచ్చినప్పుడు అందులో వేయాలన్నారు. మంచినీరు, పరిసరాల పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కల్పిస్తే ఎంతో మార్పు వస్తుందన్నారు. కార్యక్రమంలో మెప్మా సీఎంఎం ఆనంద్, ఆర్పీలు పాల్గొన్నారు.

వైభవంగా బ్రహ్మోత్సవాలు ప్రారంభం

నేడు కల్యాణం



పెళ్లి కుమారుడైన శేషాచల శ్రీనివాస స్వామి. పక్కన శ్రీదేవి భూదేవి అమ్మవార్లు

మెట్టగుట్ట(గంపలగూడెం): గంపలగూడెం మండలం పెనుగొలను శివారు మెట్టగుట్టపై విరాజిల్లుతున్న శేషాచల శ్రీనివాసస్వామి ఆలయంలో మూడు రోజులు జరుగనున్న వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. సుప్రభాత సేవతో ప్రత్యేక కార్యక్రమాలను ఆలయ అర్చకులు తూమాటి యోగానందాచార్యులు, తూమాటి శ్యామసుందరాచార్యులు ప్రారంభించారు. శేషాచల శ్రీనివాసస్వామి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లకు పంచామృతాలతో అభిషేకం జరిపారు. అనంతరం దేవతామూర్తులను ప్రత్యేకంగా అలంకరించారు. విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనం, అగ్ని ప్రతిష్ఠాపన, అంకురారోహణ, ధ్వజారోహణ, భేరిపూజ తదితర కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ జొన్నల ప్రతాపరెడ్డి, కమిటీ సభ్యులు పర్యవేక్షించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం 10 గంటలకు శ్రీదేవి భూదేవి సమేత శేషాచల శ్రీనివాసస్వామి కల్యాణం నిర్వహిస్తారు.

ముమ్మరంగా తాగునీటి పైప్‌లైన్ పనులు



సూరంపాలెంలో చేపట్టిన పైప్‌లైన్ పనులు

చాట్రాయి: వేసవిలో తాగునీటి సమస్య రాకుండా మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయి. చనుబండ గ్రామ పంచాయతీ పరిధిలో జల్‌జీవన్ మిషన్ పథకంలో భాగంగా నూజివీడు ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు సహకారంతో సుమారు రూ.90 లక్షల వ్యయంతో పనులు చేపట్టారు. 90 వేల లీటర్ల సామర్థ్యంతో వాటర్ ట్యాంకు నిర్మాణ పనులు, గ్రామంలోని జగనన్న కాలనీ, మెయిన్ బజారు, పాత, కొత్త దళితవాడల్లో పైప్‌లైన్ పనులు, రెండు బోర్లు, రెండు మోటార్లు అమర్చి తాగునీటి సరఫరాకు సన్నద్ధం చేశారు. కాగా గ్రామ శివారు సూరంపాలెం దళితవాడలో రూ.34 లక్షలతో ఒక బోరు, మోటారు, పైప్‌లైన్ పనులు వేగంగా జరుగుతున్నాయి. అదేవిధంగా పోతనపల్లిలో రూ.91 లక్షలు, చిత్తపూరులో రూ.80 లక్షలు, నరసింహారావుపాలెంలో రూ.20 లక్షలతో పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. దీంతో ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఈ-క్రాప్ నమోదు చేయాలి

నూజివీడు: దాళ్వా సీజన్‌లో రైతులు సాగు చేసిన పంటలను రైతుభరోసా కేంద్రాల సిబ్బంది తప్పనిసరిగా ఈ-క్రాప్ నమోదు చేయాలని ఆర్డీఓ వై.భవానీ శంకరి అన్నారు. మీర్జాపురంలో శుక్రవారం ఈ-క్రాప్ నమోదు విధానాన్ని పరిశీలించి మాట్లాడారు. పంట నమోదు చేస్తేనే వ్యవసాయశాఖకు సంబంధించిన ప్రభుత్వ పథకాలు అందుతాయన్నారు. రైతులు సాగు చేసిన ప్రతి ఎకరా కూడా నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారిణి ఎ.చాముండేశ్వరి, వీహెచ్ఏ పావని, వీఆర్వో శ్రీరాములు, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

చాట్రాయి: సూరంపాలెం గ్రామంలోని అభయాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళలు హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. అనంతరం అన్నదానం చేశారు. నూజివీడు మాజీ ఎమ్మెల్యే చిన్నం రామకోటయ్య స్వామి వారికి పూజలు చేశారు.

నిరసన ప్రదర్శన

నూజివీడు: రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో గద్దె దింపాలని ఏఐటీయూసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చలసాని వెంకట రామారావు పిలుపునిచ్చారు. దేశ రాజధాని ప్రాంతంలో ఆందోళన చేస్తున్న రైతులపై కాల్పులు జరిపి యువ రైతును బలి తీసుకున్న కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా వామపక్షాల పిలుపు మేరకు పట్టణంలోని చిన్న గాంధీ బొమ్మ సెంటర్‌లో ఏఐటీయూసీ, ఏపీ రైతుసంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. రామారావు మాట్లాడుతూ రైతులు గిట్టుబాటు ధర అడిగితే కాల్చి చంపుతారా అని ప్రశ్నించారు. ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ శాంతియుతంగా ఆందోళన చేస్తున్న రైతులపై లాఠీఛార్జీ చేయడం, టియర్‌గ్యాస్, ప్లాస్టిక్ బుల్లెట్‌లతో మితిమీరిన బలప్రయోగం చేయడం దారుణమన్నారు. రైతు సంఘం సీనియర్ నాయకులు కొమ్మన నాగేశ్వరరావు, నాయకులు బత్తుల వెంకటేశ్వరరావు, చాట్ల పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

నూజివీడును వదిలి వెళ్లను

ముద్దరబోయిన వెంకటేశ్వరరావు



కాట్రేనిపాడులో పర్యటిస్తున్న మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన వెంకటేశ్వరరావు

ముసునూరు: నూజివీడు గడ్డపై అడుగు పెట్టి నీతివంతమైన, నిస్వార్థమైన రాజకీయాలు మాత్రమే చేశానని, ఎవరి డబ్బు ఆశించలేదని మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. మన నూజివీడు–మన ముద్దరబోయిన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాత్రి మండలంలోని కాట్రేనిపాడులో ఆయన విస్తృతంగా పర్యటించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిస్తేజంగా ఉన్న నూజివీడు టీడీపీని 10 సంవత్సరాలు మోసి, నిలబెట్టిన నన్ను అదే పార్టీలోని ఒక వర్గం వారు తమకు సీటు దక్కడం లేదనే అక్కసుతో ఐదారు నెలలుగా దుష్ప్రచారం ప్రారంభించారన్నారు. వారి ఆశలు కూడా భంగం కావడంతో స్నేహితుడినే పోటీగా తీసుకువచ్చి, ఇన్‌చార్జ్‌గా నియమించి, స్నేహితుల మధ్య వైరం పెట్టేలా రాజకీయాలు చేశారన్నారు. 10 సంవత్సరాలు కష్టపడి ఆ పార్టీ కోసం పనిచేస్తే, తనను నమ్మించి, మోసం చేశారని అన్నారు. తాను నూజివీడును వదిలి ఎక్కడికీ వెళ్ళడం లేదని, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల అండ దండలతో ఇక్కడే రాజకీయాల్లో ఉంటానన్నారు. నమ్మించి, నయవంచన చేసిన టీడీపీకి బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా హరిశ్చంద్రపురం, గొల్లగూడెం ఏరియాల్లోని యువకులు, మహిళలు ముద్దరబోయినకు ఘన స్వాగతం పలికి తమ మద్దతును తెలిపారు.

మామిడిలో తెగుళ్ల నివారణకు చర్యలు చేపట్టాలి



మామిడితోటలకు సోకిన తెగులును పరిశీలిస్తున్న ఉద్యాన శాఖాధికారి

తిరువూరు: తిరువూరు మండలంలోని మామిడితోటల్లో పలు తెగుళ్లు సోకడంతో ఉద్యాన వన అధికారులు శుక్రవారం పరిశీలించారు. తేనె మంచు, తామర పురుగు, పిందె రాలే సమస్యలతో మామిడి పంటకు ఏర్పడే నష్టాన్ని ఉద్యానవన అధికారి సోహెల్ అహ్మద్ రైతులకు వివరించారు. తెగుళ్ల నివారణకు మామిడి తోటల్లో జిగురు అట్టలు ఏర్పాటు చేయాలని సూచించారు. పిఫ్రొనిల్ 80 శాతం 0.4 గ్రాములు లేదా థాయోమిథాగ్జామ్ 0.5 గ్రాములను లీటరు నీటికి వేపనూనెతో కలిపి పిచికారీ చేయాలని, కాయ మచ్చ తెగులు నివారణకు హెగ్జాకోనజోల్ 2 మిల్లీ లీటర్లను లీటరు నీటిలో కలిపి లేదా ఆజాక్స్ ట్రోపిన్ ఒక మిల్లీ లీటరును కలిపి పిచికారీ చేయాలన్నారు. మామిడిలో చీడపీడలు, నీటిఎద్దడి పోషక లోపాల కారణంగా హార్మోన్ల సమతుల్యత లోపించి పిందె రాలే సమస్య వస్తుందని, దీని నివారణకు పిందె కట్టు దశ నుంచి కాయ పెరిగే దశ వరకు కనీసం రెండు నీటి తడులను ఇవ్వాలని సూచించారు. ప్రతి చెట్టుకు కిలో యూరియా అర కిలో పొటాష్ వేయాలని, సస్యరక్షణ చర్యలకు తమ కార్యాలయంలో పూర్తి సమాచారం పొందవచ్చని చెప్పారు.